నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 7 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 7, 2023 | JANAGAON | పేజీలు PAGES : 8


- ప్రజలతో మమేకమైన నాయకుడి మృతి పార్టీకి తీరనిలోటు
- సంపత్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం
- జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి
- బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సంతాప సభ.. ఘన నివాళులు
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

8



పాగాల సంపత్‌రెడ్డి చిత్రపటం



పాగాల సంపత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ

# పాగాల ప్రజానేత..

**గులాబీ దళపతి కేసీఆర్ మనసులో ఉన్న వ్యక్తి**

## జడ్పీ చైర్మన్‌గా, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి సేవలు

'ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన నాయకుడు.. గులాబీ దళపతి కేసీఆర్ మనసు చూరగొన్న నేత.. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా, జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాగాల సంపత్‌రెడ్డి హఠాన్మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటు..' అని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. పాగాల సంపత్‌రెడ్డి సంతాప సభ బుధవారం జనగామలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించగా, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, నాయకుల తోపాటు వేలాదిగా పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు పల్లా, కడియం మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో ఉండే సంపత్‌రెడ్డి అకాల మృతి తమను ఎంతగానో కలిచివేసిందన్నారు. వారి కుటుంబానికి పార్టీ పరంగా, తాము అండగా ఉంటామన్నారు. నాయకులు, కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని కోరారు.

*- జనగామ, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ)*



సంతాపసభకు హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

3లో

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

- మహనీయులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి
- భారత రాజ్యాంగ నిర్మాత వర్ధంతి సభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

# ఆరుగాలం కష్టం వర్షార్పణం

## తుఫాన్ ప్రభావంతో నీటి మునిగిన పంటలు

పగలనక, రాత్రనకా కష్టించిన రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పంట చేతికొచ్చే వేళ చెడగొట్టు 'మిగ్‌జాం' తుఫాన్‌తో అంతా తుడిచిపెట్టుకుపోయింది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పలుచోట్ల వరి, మిర్చి, మక్కజొన్న, పత్తి చేలు నీట మునగగా, పలుచోట్ల కల్లాలను వరద నీరు ముంచెత్తింది. వర్షానికి తడవకుండా వేసిన టార్పాలిన్ షీట్లు, పరదాలు గాలికి కొట్టుకుపోవడంతో ధాన్యంలో నీరు నిలిచింది. కల్లాల్లో వడ్లను ఆరబెడుతున్న రైతులు వాటిని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చలిగాలులు తోడవడంతో ప్రజలు ఇళ్లలోంచి రావడానికి ఇబ్బంది పడుతున్నారు.

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 6*

- నేలవాలిన వరి, మిర్చి, మక్కజొన్న, పత్తి చేలు
- పలుచోట్ల కల్లాలను ముంచెత్తిన వరద
- అకాల వానతో ఆగమవుతున్న రైతులు
- చల్లని గాలులతో వణుకు మొదలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు

- మధ్య పేజీలో

